

# తలక్రిందులైన స్వప్నం

లక్ష్మి

ఆమె ప్రతి ఆదివారం చర్చికి వస్తుంది. ఒక్క వారమైనా తప్పదు. ఉదయం సాయంత్రం ఆమె అదే స్థానంలో కూచుంటుంది. ఆమెకు ఎడమ ప్రక్కగా ఆ అబ్బాయి, ఆమె కొడుకు కూచుంటాడు. ఎప్పుడూ వాళ్లు చౌకరకం దుస్తులే వేసుకొనేవారు. కాని చాల పరిశుభ్రంగా ఉండేవి వాళ్ళ దుస్తులు, ఆమె చాలా బీదది. ముఖంలో ఎప్పుడూ దిగులు, దైన్యం తాండవిస్తుంటాయి. ఆమె బీదస్థితివల్ల కాదు. ఇంట్లో పరిస్థితివల్ల, ఆ బైబిలు ముందు పెట్టుకొని శ్రద్ధగా చదువుతూ వింటూ ఉంటుంది అంతసేపూ. తర్వాత మెల్లగా లేచి అబ్బాయి చేయిపట్టుకొని మామిడితోపుగుండా వెళ్తుంది ఇంటికి. ఆమామిడి చెట్లక్రింద ఎవరైన ఇరుగుపొరుగువాళ్ళతో రెండు మూడు ముక్కలు మాట్లాడుతుంది. ఆ సమయంలో కొడుకు జాన్ తన స్నేహితులతో ఆటపాడుతూ పరుగెత్తుతూ ఉంటాడు. ఆతల్లి మాతృగర్వంతో తన బిడ్డవైపు, ఆరోగ్యంగా ఉన్న అతని శరీరంవైపు చూసేది. ఆమె హృదయం ఒక క్షణికమాత్రమైన సంతోషంలో నిండిపోయేది.

ఆమె అన్నికష్టాలను భరిస్తూ జీవిస్తూండడం ఆకొడుకు కోసరమే. ఆమె ప్రాణమంతా అతని మీదే ఆధారపడి ఉన్నది. ఆమె భర్త ఒక పశువు, వెధవ అలవాట్లు అన్నీ ఉన్నాయి, అతని ముఖమే భయంకరంగా ఉంటుంది. కూడా తిరిగే కొద్దిమంది త్రాగుబోతులు, జూదగాండ్లు తప్ప అతనికి స్నేహితులెవరూ లేరు. అసలెవరికేనా అతని దగ్గరకు పోయేదానికే భయం. ఆమె ఎంతో ఓర్పుతో అతని భయంకరత్వాన్ని భరిస్తూ వచ్చింది. అసాధారణమైన సహనశక్తితో ఆమె అతను పెట్టే బాధలన్నిటినీ భరించేది. కొన్ని సమయాల్లో దేవుడు మనుష్యుని అసాధారణంగా, దారుణంగా పరీక్షిస్తూంటాడు. మనిషిగుండె బీటలువారేట్టు చేయటానికి అవకాశా లేర్పరుచుతాడు. కాని ఆమె అన్ని గుండెపగుళ్ళను జాన్ కోసం తను కన్నబిడ్డకోసం భరించింది. నిదానంగా దేవుని పరీక్షలను ఎదుర్కొంది ఆతండ్రిని, ఆపశుతుల్యుని, ఆక్రూరుని కూడా ఆమె ఒకప్పుడు ప్రేమించింది. తననెంత హీనంగా చూస్తూండినా ఆమె ఒక్క విసుగు మాట, ద్వేషపు పలుకు పలుకలేదు.

అలా కొన్ని సంవత్సరాలు కాలచక్రంతో దొర్లిపోయాయి. జాన్ బాల్యందాటి యువకుడైనాడు. కాలం అతని శరీరంలో మాత్రమే కాక అన్నిటిలో అనేక మార్పులను తీసుకొచ్చింది. కాని ఆ కాలమే అతని తల్లిని కృంగదీసింది. ఆమె దేహం వంగిపోయింది. అడుగులు తడబడుతున్నై. తలకొద్దిగా ఎప్పుడైనా వణుకుతుంది. కాని ఆమెకు ఊత ఇవ్వవలసిన చెయ్యి ఆమె చేతిలో లేదు. ఆమెను ఆనందింపచేయవలసిన ముఖం ఆమె ముఖానైనా చూడటంలేదు. ఇప్పటికి కూడా ఆమె అదేస్థానంలో కూచుంటుంది. ప్రతీ ఆదివారం వెళ్ళి కూచుంటుంది. కాని...ఆమె ఎడమవైపు సీటు ఖాళీ, మునుపటి వలెనే బైబిలు జాగ్రత్తగా ఆమె ఎదుట తెరువబడి ఉన్నది. కాని ఇప్పు డామెతో కూడా గడిపేవాళ్ళు లేరు. ఆమె కళ్ళు నీళ్ళతో నిండిపోతై. అక్షరాలేమీ కనబడవు. అంతా గజిబిజిగా ఉంటుంది.

అలా ఆ అలుకుపోయిన అక్షరాలనే చూస్తూ ఏదో భయంకరమైన సన్నివేశాన్ని ఎదురు చూస్తుంది. చుట్టూ చీకటి. ఎక్కడా ఎవరూ ఉండరు. దూరంగా నక్కకూత వినపడుతుంది. చెట్లు నిశ్చలంగా నిలబడివుంటాయి. ఆ చీకట్లో తను ఎవర్నో వెతుక్కుంటూ పరుగెత్తుతుంది. ఓ చెట్టుకింద ఎవరో గభాలున కూలిపడిన చప్పుడువినపడుతుంది. దడదడ లాడుతూన్న గుండెని పట్టుకుని ఆ చెట్టువైపు పరుగెడుతుంది. అదృశ్యాన్ని చూడలేక కవ్వున అరుస్తుంది. చెట్టుకింద జాన్ చేతులకు సంకెళ్లతో స్పృహతప్పి పడివుంటాడు. తను పిలిచినా పలకడు దిక్కులు దద్దరిల్లేట్టు అరుస్తుంది. చెట్టు విరిగిపడిపోతుంది. అంతే, అక్కడ ఆమె తప్ప మరెవరూ ఉండరు. అదే సన్నివేశం మళ్లా ఇప్పుడు రుద్ధకంఠంతో ఆమె ఒక వాక్యాన్ని ఉచ్చరిస్తుంది. 'తెలియక చేసిన నేరాలనుంచి నాబిడ్డ నిరక్షించు', అంతే. హడలిపోతుంది. పుస్తకం మూసేస్తుంది. ఆ వాక్యం ఎలా ఉచ్చరించిందో ఆమెకే తెలియదు. అక్షరాలన్నీ జ్వాలల్లాగ ఆమెని నిలువునా దగ్ధం చేస్తున్నట్టనుకుంటుంది. గడగడ లాడిపోతుంది. వెలువడిన వాక్యం సింహనాదం చేస్తూ ప్రతిధ్వనిస్తుంటే వినలేక చెవులు మూసేసుకుంటుంది. కళ్ళనీళ్ళు జలజలా రాలుతాయి. అంతే ఇక ఒక క్షణం అక్కడ ఉండదు. దోవలో మునుపటిలాగే ఆమె పరిచయిస్తులంతా పలకరిస్తారు. కాని వాళ్ళకేం జవాబు చెప్పరు. తలపై ముసుగు ఇంకా క్రిందికి లాగుకుని కృంగిపోతూ వెళ్ళిపోతుంది జైలువైపు. దూరాన్నే ఓచెట్టు చాటున నుంచుని కటకటాల్లో ఉన్న కొడుకును చూస్తుంది. మళ్ళా అప్రయత్నంగా ఆవాక్యం వెలువడుతుంది, 'తెలియక చేసిన నేరాలనుంచి నాబిడ్డను రక్షించు'. అదే ఆఖరిరోజు. రేపు మళ్ళా జాన్ కనిపించడు.

తీర్పు నిన్ననే ఐపోయింది. సంకెళ్ళతో జాన్‌ని జడ్జీముందు నిలబెట్టారు. జడ్జీ తీర్పు చెప్పేశాడు. జాన్‌కు ఉరిశిక్ష విధించబడింది.

—: అద్గదీ! రైటో :—




" నా షైలా! నన్నూ నా ప్రేమను తృణీకరించావంటీ — ఇదేక త్తిపీటతో ఇక్కడే, ఇలాగే పీక నరుక్కుచస్తా......"

" హాయ్యో! హాయ్యో! ఒద్దుబాబోయ్! అట్టానీవుచస్తే నీ శవంతో బాటు - మా క త్తిపీటను కూడ పోలీసాళ్లు లాక్కుపోతారు - ఇంటికంతా ఒక్కటే క త్తిపీట - అదిలేకపోతే మా చెడ్డ చిక్కొచ్చె !!!!

ఆ క్షణాన్నే ఒక దారుణమైన స్త్రీ కేకతో కోర్టంతా ప్రతిధ్వనించింది. ఆ కేక నేరస్థునిహృదయంలో ఒక విధమైన భయాన్ని కలుగజేసింది. మరణశిక్ష విధించబడినా చలించని హృదయంలో ఆ కేక ఒక బాకుపోటయింది. అసహ్యకరమైన మౌనంతో అణచిపెట్టబడియున్న ఆ పెదవులు కొద్దిగా వణకి విడివడినాయి. ముఖం పాలిపోయింది. దేహమంతా స్వేదసిక్తమైంది.

ఆమె, ఆతల్లి జడ్జి కాళ్ళమీదపడి తనబిడ్డ ప్రాణాన్ని రక్షించవలసిందని కోరింది. దేవుని పేరుతో తన కొడుకుకొరకై క్షమాభిక్ష అడిగింది. తనకష్టాన్ని చూచి అయినా తాను అనుభవించుచున్న బాధలను చూచి అయినా తన పిక్కగా నొక్కబిడ్డ ప్రాణదానం ప్రార్థించింది.

— దారుణ ప్రేమ:—




"ఆరెరె! తిరపతి మంగలి క్షవరం మల్లే హాలు అసంపూర్ణ నిర్మాణంతోనే—ప్రారంభిం చేస్తున్నారు...యీ హాలువాళ్లు పరమానందయ్య శిష్యేల్లాగున్నారే!"

"అద్గదీ!! రైట్ గా చెప్పారు సార్—"పరమానందయ్య శిష్యులు" ఫిల్మే ఆడేది..."

---

ఆమె దుఃఖం ఆమె బాధ మూచి జడ్జి కనికరించాడు. జాన్ కు పదునాలుగేండ్లు ప్రవాసం విధింపబడినది. ఆ క్షణమునుండే ఆమె నిలువునా కూలిపోయింది. కాని ఒక్కమాట కూడా ఆమె పెదవులను విప్పి అనలేదు.

చూసేవారికి ఆ వంగిపోయిన స్త్రీ ప్రతిదినం ఎంతో ఆత్రంగా జైలు ఆవరణలోకి రావడం హృదయవిదారకంగా ఉండేది. ప్రేమతోను, అభిమానంతోను ఎన్నోవిధాల అతని మనస్సును కరిగించేదానికి ఆమె ప్రయత్నించింది. కాని అతను అలాగే మౌనంగా, నిశ్శబ్దంగా, మొండిగా ఉండిపోయాడు. అతని శిక్షలో మార్పుగూడా అతనిలో ఏమీ మార్పు కలిగించలేదు. అతను ఒక్కరవ్వకూడా చెక్కుచెదరలేదు. కాని ఇన్ని దినములామె దేన్ని ఆధారంగా పెట్టుకొని జీవించుచుండినదో ఆ ఆశాకిరణము ఆరిపోయింది. ఆమెలో సహనశక్తి క్షీణించినది. ఇన్నిదినములు మనోబలముతో శరీరబలహీనతను కప్పిపుచ్చుచుండినది, కాని మానసికంగా తిన్న దెబ్బవల్ల ఆమె కోలుకోలేకపోయింది. ఆమె జబ్బుపడింది. కాని అలాగే తన వణకుతూ ఉండే శరీరంలో మెల్లగా పడకమీదనుండి లేచింది. ఇంకొకసారి కొడుకును చూచేదానికి కాని ఆమెలో బలహీనత ఎక్కువయింది. స్మృతిహీనంగా నేలమీదపడిపోయింది.

ఇప్పుడు నిజంగా యువకుని గుండెనిబ్బరం పరీక్షచేయబడింది. కాని దాని ఫలితం అతనిని ఉన్మత్తప్రాయునిగా చేసింది. ఒక దినమంతా గడచిపోయింది. కాని అతని తల్లి రాలేదు. రెండవ దినం గూడ జరిగిపోయింది. కాని ఆమె అతని దగ్గరకురాలేదు. మూడవదినం సాయంత్రమైంది. ఆమె కనబడలేదు. ఇంక ఇరవైనాలుగు గంటలలో అతడు ఆమెనుండి వేరుచేయబడుతాడు. బహుశా శాశ్వతంగా!...ఆమాట అనుకోగానే అతనిగుండె బరువెక్కింది. ఒక్కసారిగా వెయ్యి పేజీల వెనక్కుపోయింది అతని మనస్సు. మరచిపోయిన సంగతులన్నీ ఒక్కొటొక్కటిగా జ్ఞాపకం రాసాగాయి. ఆచిన్న చీకటికోణంలో ఇటు నటు తిరుగ మొదలుపెట్టాడు. అతని మనోవేదన నిమమడింప జేయటానికన్నట్టు ఈలోకంలో అతని నిస్సహాయతను తెలియజేసేమాట, ఆదారుణమైన వార్త అతని చెవినిపడింది. తన తల్లి తానెరిగియున్న ఒకే ఒక ప్రేమమూర్తి, కరుణామయి జబ్బుగా ఉన్నది. లేవలేనిస్థితిలో, ఎవరూ సహాయం చేసేవారు లేక పడియున్నది. తానుండే ప్రదేశానికి ఒకమైలుదూరంలో. బహుశా...చనిపోతుందేమో తనకీ శృంఖలాలు లేకపోతే ఒక్కసారిగా పరుగెత్తి ఆమెదగ్గర చేరేవాడు. గేటు దగ్గరకు పరుగెత్తాడు. ఆ ఇనుపకమ్మీలు నిర్దాక్షిణ్యంగా వేరుచేస్తున్నాయి తనను తన తల్లిదగ్గర నుంచి, వాటిని లాగాడు, లాగాడు, ఆశబ్దం ప్రతిధ్వనులిస్తూన్నది. కాని గేటు త్రోవ ఇవ్వలేదు. విసుగుతో ఆందోళనతో, తెలియరాని యాతో

నతో వెనుకకు తిరిగాడు. శూన్యంగా తెల్లనిగోడ అతని అదృష్టాన్ని పరిహాసిస్తూన్నది- ఆ వెక్కిరింపు సహించలేకపోయాడు- త్రోవ ఇవ్వాలన్నట్టుగా తలమోదుకున్నాడు- కాని అభవనపు గోడలు చలించలేదు- నిస్పృతో నిండిపోయింది అతని హృదయం. మొగాన చేతులుంచుకొని చిన్నబిడ్డవలె ఏడ్చాడు.

ఆరాత్రే అతనిని ఓడవద్దకు తీసుకవెళ్ళారు. కాని పోయేముందు అతని తల్లి అతనిని క్షమించినదని తెలుసుకున్నాడు. అతని హృదయం పశ్చాత్తాపంతో నిండిపోయింది. తాను తిరిగి వచ్చినదే తన తల్లి సౌఖ్యంకొరకు తాను యావచ్ఛక్తినీవినియోగిస్తానని ప్రతిజ్ఞచేశాడు- కొన్నివారములలోపుననే అతని తల్లి ప్రాణం కాస్తా ఎగిరిపోయింది- పాపం! చచ్చి సుఖపడింది-

ప్రవాసంలో ఎంతో కష్టపడి అనుమతి తీసుకొని తన తల్లికి పశ్చాత్తాప హృదయంతో చాల జాబులు వ్రాసాడు పాపం! జవాబులేదు- ఆమెకు చేతకాదేమో అనుకున్నాడు- కొద్దిదినములలోనే అందరు వారి కుటుంబమునే మరచిపోయినారు-

తల్లికి చేసిన వాగ్దాన ప్రకారం (ఆమె పరోక్షంలో) విడుదల అయిన వెంటనే స్వదేశమునకు తిరిగివచ్చాడు- తన ఊరుకు కాలినడకతో ఒక ఆదివారం సాయంత్రానికి చేరాడు- పదిహేడు సంవత్సరముల తర్వాత మరల ఆబాటలో నడుస్తున్నాడు- చర్చి సమీపించింది. అదే మెట్లమీద సంవత్సరాల క్రిందట తన తల్లితోగూడ నడిచాడు- ఒకసారి అతను దిగులుగా తన తల్లి యొక్క పాలిపోయిన ముఖంలోకి చూచాడు- ఆమె కూడ అతని ముఖంలోకి అలాగే చూస్తోంది- చటుక్కున ఆమె కండ్లనిండా నీళ్ళు నిండాయి- ఎందుకో తెలియకుండా తానుగూడ ఏడ్చాడు, చర్చిలోపలికి వెళ్ళాడు- అక్కడ అందరు వెళ్ళిపోయారు- తమ పాతస్థానానికి వెళ్ళి చూచాడు- అదిగూడా ఖాళీగా ఉంది- అక్కడనుండి దిండు తీసివేయబడ్డది- బైబిలుగూడ అక్కడ లేదు- ఒకవేళ తనతల్లి ఇంకా బీదసీటులో కూర్చుని ఉందేమో అనుకున్నాడు- మెల్లగా వెలుపలికి వచ్చి వీధిలోకి పోయాడు, ఎవరూ అతనిని గుర్తించినట్లులేదు- ఎంతోమంది అతని వంక చూచారుగాని అతనిని పలుకరించలేదు- గాలి వెచ్చగా ఉన్నది, సంజె చీకటి బాగా అలుముకొంటా, ప్రతిఇంటిలోను దీపములు వెలిగించబడి ఉన్నాయి, వాకిళ్ళల్లో పిల్లలు ఆనందంగా ఆడుకుంటున్నారు, సూర్యుని అఖరు కిరణం గూడా భూమి మీదపడింది, చేలలోని పైరంతా ఒక విధమైన పసిమితో వెలిగిపోయింది, పడమటి వైపునుండి చీకటులు దట్టంగా అలుముకుంటూ వచ్చాయి, జాన్ మెల్లగా తన బాల్యంలో ఉండిన ఇంటివైపు వెళ్ళాడు, ఆచిన్ని తోటలో చెట్లు ఎక్కువగా ఉన్నాయి, పూల చెట్లు నిండుగా పూసి ఉన్నాయి, కాని ఆపెద్ద చెట్లు, అప్పటివి, ఇంకా వున్నాయి, ఇంటిలోనుండి ఏవో మాటలు నవ్వులు వినబడుతున్నాయి, కాని అవి అతనికి పరిచిత కంఠస్వరములు గావు. వాళ్ళు చాల సంతోషంగా వున్నారు. కాని అతని తల్లి సంతోషంగా వుండలేదు, అందులో తాను ఎక్కడో దూరభూమిలో వుండగా... మెల్లగా చూరులోనుండి చూశాడు, అంతా కొత్త ముఖాలు ఇవతలికి వచ్చాడు, తాను ఎన్నిసారులు తనతండ్రి కోపమునుండి తప్పించుకొనుటకై వీధిలోకి పరుగెత్తేవాడో, ఎన్నిసార్లు తన తల్లి పడకమీద పండుకొని దిండులో తలదూర్చి, తనతండ్రి కోపపుమాటలను, దెబ్బలశబ్దాన్ని, తల్లి ఏడ్పును విన్నాడో తలచుకొనేసరికి బాధ ఎక్కువైపోయింది.

ఆఖైదీరాక ఈవిధంగా వుంది. ఒక మంచి మాటలేదు, ఒక చిరునవ్వులేదు, ఒక ప్రేమపూరిత హృదయం తనను ఆదరించే దానికిలేదు. జాన్ ఒంటరిగాడై ఈలోకంలో నిలచిపోయినాడు, దుఃఖంతో కంఠం పూడుకపోయింది-

అతను తన ప్రవాసంలో తన స్వదేశంలో తనకుండే సంబంధము తన బాల్యము, వీటిని గురించి ఎన్నోవిధాల అనుకునేవాడు- తాను తిరిగి వచ్చినను తన స్వదేశమంతా అట్లే వుంటుంది అనుకున్నాడు, మునుపటివలెనే తన తల్లి తన దుర్మార్గాన్నంతా సహించి, క్షమించి, ప్రేమతో చూస్తుంది, అనుకున్నాడు. కాని ఆతల్లి కనపడలేదు, చనిపోయి వుంటుంది, కాని అతను ఎవ్వరినీ




అడుగలేదు. అడగవలసిన కారణం గూడా అవుపడలేదు, ఆ పాలిపోయిన ముఖం పగిలిపోయిన గుండెతో ఒక్కక్షణమైనా ఎలా జీవించిందో? ఇంక కనపడదు, ఇంక ఆముఖం కనుపడదు. ఈ నగ్నసత్యం అతని హృదయాన్ని కలత పెట్టింది. ఈలోకంలో ఇంకెవరూ తనకు లేరు, ఆతండ్రి... ఛీ!...అనుకుంటేనే పాతకం చుట్టుకుంటుంది.

మెల్లగా తనకు చిరపరిచితమైన పచ్చిక బయలులోకి వెళ్లాడు, చేతులలో ముఖం కప్పుకొని ఆపచ్చికమీద పండుకొన్నాడు, తన దగ్గరలోనే పండుకొనియున్న ఇంకొక వ్యక్తిని అతడు చూడలేదు, కాని అవ్యక్తి జాన్‌ను చూడటాని కని ప్రక్కకు తిరిగాడు. దుస్తులశబ్దం విని జాన్ తలపైకెత్తాడు, అవ్యక్తి ఇతనిని చూచి లేచి కూచున్నాడు, ఇతనిని గుర్తించినట్లు త్రుళ్లిపడ్డాడు. జాన్ మెల్లగా లేచి నిల్చున్నాడు, ఇద్దరూ ఒకరి ముఖంలోకి ఒకరు చూడసాగారు, అముసలతని ముఖం పాలిపోయింది, కాళ్ళు కొద్దిగా వణికాయి, ఒకటి రెండడుగులు వెనుకకు వేశాడు, జాన్ ముందుకు వెళ్ళాడు,

"నాతో నూట్లాడవా" జాన్ పెగులుతూన్న కంఠంతో అన్నాడు-

"పో! దూరంగా పో" అంటూ ఆ ముసలి వ్యక్తి ఇంకొంచెం వెనక్కుతగ్గాడు. జాన్ తనతండ్రిని ఇంకా సమీపించాడు,

"దూరంగా పో వెధవా" అంటూ తండ్రి జాన్ ముఖంమీదొక గుద్దుగుద్ది భయంకరంగా అరిచాడు.

"తండ్రి...సైతాన్" అని గొణుక్కుంటూ జాన్ పటపట పళ్లు కొరికాడు వేగంగా ముందుకుపోయి ఆ ముసలతని గొంతుపట్టుకున్నాడు. కాని అతడు తనతండ్రి వెంటనే అతని చెయ్యి శక్తిహీనంగా విడివడింది.

ముసలివాడు పెద్దకేక పెట్టాడు. ఆకేకతో ఆ చేలన్నీ ప్రతిధ్వనించాయి. అతని ముఖం నల్లబడింది. నోటివెంబడి ముక్కులవెంబడి రక్తం, నురుగువచ్చింది. పక్కి అతని శరీరం క్రిందపడింది, కొడుకువంగి అతనిని పైకెత్తేలోపల అతను చనిపోయినాడు. భయంలోనే అతనిగుండె నిలిచిపోయింది. అశవాన్ని మెల్లగా క్రిందపెట్టాడు. ప్రకృతి నిశ్శబ్దంగా ఆ యువకహృదయాలో వివిధభావాల సమ్మేళనాన్ని గమనించుతూంది. అది ప్రకృతికి సహజమేగదా? జాన్ శూన్యంలోకి చూస్తూన్నాడు.

"ఆ! ఆ!! అదేమిటి? అమ్మ...అమ్మా... నన్ను క్షమించు... నేను వస్తున్నాను...అమ్మా..." అని అరుస్తూ పరుగెత్తి వెళ్ళిపోయాడు. ఎక్కడికో! ఎక్కడికో!!